Vaartha    Dt- 08/01/14

# అద్భుత నిర్మాణం మెట్రోరైల్ : ఎన్‌విఎస్‌రెడ్డి




'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్' అనే అంశంపై జరిగిన సదస్సును ప్రారంభిస్తున్న హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త :** మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అద్భుతమని, దీన్ని వేగంగా పూర్తి చేస్తున్నామని మెట్రో రైల్ ప్రాజెక్టు ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అమలవుతున్న కొత్త మార్పులతో అద్భుతమైన కట్టడాలు సులభంగా రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్' అనే అంశంపై విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్థికాభివృద్ధి, పర్యావరణ రక్షణ మధ్య సమతుల్యం సాధించడానికి సివిల్ ఇంజనీర్లు పరిష్కారామార్గాలు అన్వేషించడానికి తగిన సలహాలు సూచనలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సివిల్ ఇంజనీరింగ్ పరిశోధకులు వినూత్న సాంకేతిక పరిష్కారాలు, ఆలోచనలతో ముందుకు రావాలన్నారు. హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టు గురించి ప్రసంగిస్తూ ఈ ప్రాజెక్టు సవాళ్లలో ప్రధానంగా ఇంజనీరింగ్ సంబంధ విషయాలు ముఖ్యమని పేర్కొన్నారు. నాయకత్వ నైపుణ్యాలు, బహుళ నైపుణ్యం వంటి వాటిని అధికమించడానికి ఇంజనీర్ల సలహాలు సూచనలు చాలా అవసరమన్నారు. హెచ్ఎంఆర్ ప్రాజెక్టు నిర్మాణాలలో భాగంగా 90శాతం రోడ్ల నిర్మాణ సమయంలో ట్రాఫిక్ నిర్వహణ సమస్యలు తలెత్తినా వాటిని అధిగమించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డిఎన్.రావు, ప్రొఫెసర్ వి.రామకృష్ణన్, సౌత్ డకోటా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డబ్ల్యుఎఫ్ గిగర్, ప్రొఫెసర్ ఇందుభూషన్, ప్రొఫెసర్ టిఎఫ్.ఎఫ్ డబ్ల్యుఎ (సింగపూర్), ప్రొఫెసర్ బి.విజయరాఘవన్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.డి.నాయుడు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి మల్లేశ్వరరావు తదితరులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ఇంజినీర్లు, పరిధోకులు, మేధావులు పాల్గొన్నారు.